# మహావీరచక్రం

★రచన. ఇంద్రకంటి వెంకటసూర్యనారాయణ★

యౌవ్వనం, తన శరీరంలో పొంచి పొంచి దోబూచులాడుతూన్న సమయంలోనె నరసయ్య మిలిటరీ డిపోలో కుదురుకున్నాడు నిత్యము నరసయ్య అందరితోపాటు ఏడు గంటలయ్యేటప్పటికె డిపోచేరుకునేవాడు వందలాది, వేలాది, తూటాలు, హాండ్ గ్రెనేడులు, బాంబులు మున్నగు మారణాయుధాలతో నిండించిన కర్ర పెట్టెలను అందుకొని వాటి వాటి స్థానె నింపడంలో నిమగ్నుడయ్యేవాడు. కమ్మెచ్చులు తీరిన అతని శరీరంమీద ఏర్పడిన చెమట బిందువులు సూర్యరశ్మిలో ముత్యాలపలె మెరిసిపోయేవి కోలగా చిగురున ఎర్రటి మొనదేరిన బాంబుల మధ్య ఆటవస్తువులమధ్య, చిన్న కుర్రవానిలా సంచరించేవాడు నరసయ్య అతను కన్నులార మచ్చుకు ఒక పట్టణమైన యీ మారణాయుధాలక్రింద మటుమాయమై పోవడం చూడలేదు, ఎంతమంది అమాయక ప్రజలు ఆ యంత్ర సామగ్రియొక్క బలీయ శక్తికి ఆహుతి అయ్యేరో కాంచలేదు అతనికి తెలుసున్నది మాత్రం ఒక్కటి అతను అనుదినమూ గూడ్సు వేగనులలో బరువైన పెట్టెలను నింపటమె, అని అతని భావనతో ఎచ్చటో దూరానయున్న బర్మాలోని సైనికుల సరఫరాకనిమాత్రమే, తాను కూడ ఈ నాడు కాకపోయిన ఒకనాడు యీ మందు సామగ్రి వుపయోగింపవలసి వస్తుందని కలనైన తలచలేదు

నరసయ్య పని చేసెడిపోలో కాకిదుస్తులలో వారి వారి వర్గచిహ్నమైన రిబ్బనులు ధరించి సైనికులు సహరా యిచ్చేవారు నరసయ్య దృష్టిలో వారు పురుషత్వంమూర్తి భవించిన వ్యక్తులు వాళ్లుచెప్పే కథలు ఒక్కడ పనిచేపే వారంతా చెవుఖ నిలవేసి వినేవారు, అప్పటిలో నరసయ్యలో తాను వారిలా కాలేక పోయేననెడి బుగుప్స అసూయ పొడ చూపేవి.

లేబరు యూనిట్ అధికారైన జమెదారిసింగు నవ్వుతూ అనేవాడు, "నువ్వు మిలిటరీలో ఎందుకు చేరలేకపోయావు నీకున్నధైర్యం తెలివితేటలు ప్రయోగిస్తే నువ్వుకూడా నాఅంతటివాడివి అవలేక పోయేవాడివా .

"నేను దాస్యశృంఖలాల ముంచిన పరాయి ప్రభుత్వానికి సాయపడలేను" అని నిక్కచ్చిగా బదులుపలికేవాడు నరసయ్య.

"అయితే నేనెవరంటావ్! నేనుభారతీయుణ్ణి" అనివింతగా నవ్వేవాడు, అయినా నువ్వు స్వరాట్ వాదివికాదూ?

"నేనుకూడా భారతీయుణ్ణేగాని నీ లా నేను బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కనుసన్నల జీవించలేను, నేను సైనికుడిగా స్వతంత్ర భారతావనిలో చేరుతే నాగుండెనెదురొగ్గి నిలచి పోరాడుతానా దేశరక్షణ కొరకు"అని గర్వసూచకంగా పలికేవాడు,

"అదినిజమే! నువ్వుస్వతంత్ర హిందూదేశంలో తప్పకుండా చేరవచ్చు. అంతవరకూ ఎందుకు నేను మాత్రం తప్పుతానా ...అయినా రానున్నది

ఎవరుచెప్పగలరు? నరసయ్యమాటలు వింటూంచే సింగుముఖం అదోవిధంగా విచారంగా కాన్పించేది.

*   *   *

వాంఛించిన స్వాతంత్ర్యం లభించింది. ఆమాసంలోనె నరసయ్యకు పెళ్ళికూడా అయింది చిన్ననాటి శత్రువు గుండా రాముడు తప్పించి ఆఊరి జనమంతా సంతోషించేరు. పాపం నరసయ్య చాలకాలం సుఖపడలేదు. బ్రిటిష్ ఆఫీసర్లు సార్జెంట్లు ఒక్కరొక్కరె మాతృదేశానికి తరలిపోయేరు ప్రపంచయుద్ధంకూడ సమాప్తి అయిపోయింది ఏనుబు సన్నగిల్లేయి. అందరిని తగ్గించి వేసేరు. అందరిలో నరసయ్యకూడా ఒకడు.

ఇంవరలో పొదుపుగా దాచిన ధనంతో కొద్దికాలం వెలిగించేడు అదికూడ పల్చబడ సాగింది. గ్రామంలో పొలాలపని తప్పితే మరి ఏంలేదు- అదైనా ఎప్పుడూ నిలకడగా ఉండేదికాదు ఒకనాడు తీరిగ్గాకూర్చొని ఆలోచించేడు తన లోని తొలి కోరికలు చిగిరించేయి. వెంటనే దగ్గరున్న రిక్రూటింగ్ ఆఫీసుకు వెళ్ళేడు రిక్రూట్ చేయడానికివచ్చిన కెప్టెన్ ఉన్నాడు తాను మును పటిరోజుల్లో డిపోలో పనిచేసే సమయాన నేర్చుకున్న సెల్యూట్ చేశాడు నరసయ్య

కేప్టెన్ కలవరంగాచూచి గుర్తుపట్టాడు. నరసయ్యకూడ గుర్తుపట్టి చిరునవ్వు నవ్వేడు. మునుపటి సింగ్ నేడు మన సైన్యంలో కెప్టెన్.

"ఓ నీవా మాతృదేశ రక్షణానికి సిద్ధమయ్యేవు. మాటకరాదువాదివిసుమా నీవు" అన్నాడు

"కాని నన్ను చేర్చుకుంటారా .

"ఓ తప్పకుండా అంతకన్నా .''

"మరి నాకయీమధ్య పెళ్ళికూడా అయింది. భార్యనువదలి ఎలా వుండడం మరి" అన్నాడు వెర్రిగా పూర్వపు స్నేహబంధం పురస్కరించుకొని

"కొద్దికాలంపాటు ఉండాలి ట్రెయినింగ్‌లో ఉన్నంతకాలం కుదరదు. అదృష్ట వంతుడవైతే బెంగుళూరు, మదరాసులాంటి స్థలానికే వేస్తే నువ్వు భార్యతోపాటు సుఖంగా వుండవచ్చు — కాని ఎన్నిటికైన తరుణంవస్తే రణరంగంలో దూకడానికి సిద్ధంగా ఉండాలి పురుషుడువి నీవె వెనుకంజవేస్తే ఎలా "

"అయితే చేర్తాను. అదికాకుండా నాకు అలాంటి మెడల్సు " అన్నాడు అమాయక హృదయంతో నరసయ్య.

"అంతకన్న అధిగౌరవం పొందవచ్చు. నీవు మేముధరించినవి కాకుండా స్వతంత్ర భారతావనిలో మహావీరచక్రం ధరిస్తావేమో ఎవరికెరుక?"

నరసయ్యలోని ఉడుకురక్తం ఎందుకో ఒక్కసారి జోరుగా అతని దేహమంతా ప్రవహించింది.

*   *   *

కాశ్మీరులోని "ఫ్రంట్" రక్షణార్థమై మహారాష్ట్రదళం నియమింపబడింది ట్రెయినింగ్ ముగించిన నరసయ్యకూడ తన రెజిమెంటుతోపాటు అహిమగిరులు చేరవలసిందె ముందుగా కొద్దికాలంపాటు సెలవుతీసుకొని యిల్లుచేరేడు.

నరసయ్య కాకీదుస్తులతో నిటాగ్గా అందంగా ఉన్నాడు. భార్య సీతాయిచూచి సిగ్గుగా అతనిని ఆహ్వానించింది. చిట్టిపాపాయి తప్పటడుగులు వేసుకుంటూ రెండు గుప్పెటలుబిగించి ఎదురుగా పరుగెత్తుకు వచ్చేడు. నరసయ్య ఆనందంతో యెత్తుకుని ముద్దాడాడు

సాయంసమయం గుమ్మంలో మంచంవేసుకుని చిట్టిపాపను ఆడిస్తున్నాడునరసాయి. అతన్ని చూద్దామని పాతస్నేహితులంతా వచ్చేరు వారిలో చిన్ననాటి శత్రువు గుండా రాముడు కూడా ఉన్నాడు.

"మిలిటరీ జీవితం కొంచం కష్టమైనా చాలా దర్జాగా వుంటుంది ఇప్పుడు మేముస్వరాజ్యంలో

పనిచేసే వీరులంకాని కడుపుకూటికై ప్రాకులాడె మనుష్యులం కాదురా" కొంచం నరసయ్య గొంతులో గర్వం తొణికిసలాడింది.

ఇటుఅటు చూచి "అరె....నీకేమి బిళ్ళలు లేవట్రా ఆసలు నువ్వు ఇమిటేషన్ సోల్జరువిరా" అన్నాడు అసూయగా గుండారాముడు

"ఏడిసేవులేరా ఎదవాయి. నేను పూర్తిగా తర్ఫీదు అయ్యానురా? నన్ను కాశ్మీరురంగానికి వేళ్ళా! కొద్దికాలంలో నేను ఎన్ని మెడల్సు సంపాదిస్తానో చూద్దువుగాని"

"మెడల్సుకాదురా నీభాతి నలంకరించేది పురుగులు పురుగులురా! పాపం నెహూృనీకు వీరచక్రం తగిలిస్తున్నాడనుకుంటున్నావు కాబోలురా అదంతా వట్టికల్లలే. నీవు వెనుదిరిగి పారిపోతే యెప్పుడో ఏగుండుదెబ్బ తగిలో నలిగిపోతుంటే నిన్ను మంచులో పడిలేసి తక్కినవాళ్లు పోవడం మాత్రం నిజంరా' ద్వేషం అతని కన్నులలో ప్రస్ఫుట మౌతోంది. ఈమాటలు లోపలనుంచి విన్న సీతాయి గుండెల్లోనుంచి గుండు దూసుకుపోయింది. "యెలా అయినా నాభర్త వీరుడు. నీలా కబుర్లపోగు సాపాటురాయిడు కాదురా" అంది ఈసడింపుగా.

మంచుదట్టంగా కురుస్తోంది దేశమంతా తెల్లటి వెండితో నిండిపోయింది. చలి యెముకను కూడా తాకుతోంది మనుష్యులు కరుడుకట్టుకుని కొయ్యబారిపోతున్నారు. కనుచూపు మేరకూడ కనుపించటంలేదు అంత యెందుకు వంద గజాలలో ఏమిజరుగుతోందో తెలియడంలేదు. ఇంకా దూరాన పెద్దపెద్దధ్వనులు వినిపిస్తున్నాయి, వెంటనే చుట్టూ యెర్రటి ఛాయలుకూడా ఎగసి మాయమౌతున్నాయి ప్రొద్దుటనుంచి ప్రాణాలు తెగించి పోరుతున్నారు. చీకటి పడినకొద్దీ కొంచం కొంచం నీరసమైంది శత్రుదాడి. ఇంకా గుండెల్లో అదటు తగ్గనేలేదు ఆచీకటిని జూస్తుంటె ఏ పక్కన మృత్యువు పొంచిచూస్తుందో అన్న భయంగానే ఉంది

హిమం వర్షిస్తున్న ఇసుకబస్తాల మధ్య తుపాకీపట్టుకొని చలికి ముణుదుకొని కూర్చున్నాడు నరసయ్య అందరితో పాటు.

అతని ఊహలు సహాయంగా యింటికి దారి తీస్తున్నాయి ఈ టైములో సీతాయి ఏం చేస్తుంటుందో—పాపాయి మారాంచేస్తూ వుంటాదు. చిన్నపాప తనరెండు మృదుహస్తాలతో తన్ను కావలించుకున్నట్లయింది. అతని శరీరమంతా ఒక్కసారిగా మానవత్వాన్ని రూపుమాపే యీ అర్థంలేని యుద్ధంమాని కాంతిగా బ్రతకాల పించింది.

ఎన్నివందల మైళ్ళదూరమో కదా తన గ్రామం, ఆదూరాన్ని ఊహిస్తుంటె తాను చావుకు సన్నిహితుడుగా ఉన్నట్లుగా భావనకలిగింది. మంచు జోరుగా కురుస్తోంది; అప్పుడుకప్పుడె నరసయ్య మంచులో సగంకూరుకుపోయాడు చలికి అన్నట్టుగా తనపూలుకోటు మరింత దగ్గరగా వున్నవ్వుడు అస్పష్టతారకా కాంతులతో ఆమసక చీకటులలో ఎవరో కదులుతూన్నట్టయింది నరసయ్య ఒక్కసారిలేచి తుపాకి సవరించేడు, అంతానిశ్శబ్దం మునుపు వినవచ్చిన మిషన్‌గన్‌ల శబ్దంకూడ యిప్పుడులేదు. చీకట్లు భేదించుకొని శత్రువులు ముద్దగా ముందుకు త్రోసుకువస్తున్నారు. మళ్లా ఏదో కదిలినట్లయింది ఈసారి నరసయ్య లేచి ఇటూ అటూ పచార్లుచేసి చూచేడు. అంతా నిశ్శబ్దం మళ్లీ. అలాగేనిలుచుని సిగరెట్టు ముట్టిస్తున్నాడు. అనేకతుపాకులు ఒక్కసారి పెద్దగా శబ్దించేయి! క్యాంపులోని ఇసుకబస్తాల వెనుకనున్న సైనికులు అందరూ ధ్వనికి ప్రతిధ్వని అన్నటు తుపాకులు పేల్చేరు: అంతా రణగొణ ధ్వని! ఢాం. ఢాం ఢాం

హవల్‌దార్ ఆజ్ఞప్రకారం భారత సైనికులు శత్రువుల నిర్జించుకుంటూ ముందుకు పోతున్నారు క్యాంపు రక్షణార్థమై నరసయ్యని మరికొద్దిమందిని అచ్చట వదిలేరు. ఉన్న కాస్తమంది అతి

హుషారుగా క్యాంపు ఆవరణను రక్షిస్తున్నారు. ఈసారి తుపాకుల శబ్దం దూరనుంచి వినవస్తోంది. శత్రువులు వెనుకకు పారిపోయారని అనుకుని నరసయ్య ఇంక భయంలేదని ధైర్యంగా తిరుగుతున్నాడు,

భారతసైన్యం శత్రువుల తరుముతూ ముందుకు పోతోంది వెనుక దాగిఉన్న దుండగీండ్రు మెషిన్‌గన్నుల నిర్మించి క్యాంపును ఏ ఖరించి హస్తగతం చేయదలచేరు. పెద్దశబ్దం అగ్ని వర్షిస్తున్నాయి యంత్రాలు ఒక్కొక్క ఇసుకబసా కూలుతున్నాయి రక్షణ చాలకష్టం కొద్దికాలం పాటు నరసయ్యలో నిరుత్సాహం నిరాశనృత్యం చేసేయి మృత్యుదేవత అందియలరవళి అతని చెవులలో శృతిమీటింది. శత్రువుల తరిమివేసిన హవెల్‌దార్ సైనికులు క్యాంపు చేరుదామని తిరిగేరు దుండగులు ఒకవైపున క్యాంపును మరొకవైపున భారతసైన్యాన్ని మెషిన్‌గన్నులతో పోరాటం సాగించేరు భారతసైన్యం ఒకఅడుగు ముందుకు వేయలేకుండాఉంది. ఆ అగ్నివర్షంలో ఎంతమంది నిలువగలరు అటుక్యాంపు విచ్చిన్నమైపోతుంది. ఉన్న కాస్తమందికి ప్రాణాలు కొనచివర ఊగిసలాడుతున్నాయి. ఎదురుగా ఉన్న ఆకాస్త బస్తాలుకూడా తొలగిపోతే యిక ఏముంది కొద్ది గడియలతో తమపని సరి. ఇంతకు తను పీతాయిని పాపాయిని చూచె భాగ్యం లేదనుకొన్నాడు నరసయ్య.

నరసయ్య బుద్ధిలో ఒకటే ఆలోచన ఎలా జయించటం మళ్ళీ తనతోటిసిపాయిల ఎలా కలుసుకోవడం తన్ను చేరకుండా అరికట్టుతూ మధ్యగాఉన్న శత్రువుని ఎలా నిర్జించడం. తనతో కొంచందూరంలో పారాయిస్తున్న మిత్రులు ఒకరిద్దరు నేలగూలేరు అప్పుడె ఇక మిగిలిన తను ఎంచేయాలి?? ఏమిచేయగలడు?? అతని శరీరంలో ప్రతి అణుపు ప్రతి రక్తబిందువూ ప్రతి ఘటించేయి తాను ఒక స్త్రీలా ప్రాణానికాసించి పారిపోవాలా. అతని దేహమంతా రక్తం అగ్నిలా ప్రవహించింది.

ఎన్నో వందలాది రౌండ్లు నిప్పువర్షిస్తున్న ఆ యంత్రాలని ఆపివేయాలి. వాటి వెనుకనున్న విషతుల్యులరూపును పోసి ఎంతమందో శాంతికాముకుల హింసించె యీ తోడేళ్ళ కొరకేగాతాము-దూరాననుంచి వచ్చి అక్కడ నిలుచున్నది. న్యాయంకోసం కాశ్మీర్ ప్రజలు వారికి తోచినట్లుగా స్వేచ్ఛగా జీవించేహక్కు కోసం — భారతదేశ గౌరవప్రతిష్టల కోసమేగా తాను అక్కడ నిలనిలబడిందినేడు

ఏదో పీరావేశం అతన్ని ఆవరించింది. ప్రస్తుతం అతను ఒక్కడే అన్న భయంలేదు అతనికి. జేబులనిండా నింపేడు క్యాంపులోని హాండ్ గ్రెనేడ్లు. చేత రెండో భుజానున్న తుపాకి నేలకు విసిరికొట్టేడు అమాంతంగా ఇసుకబస్తాల నెక్కిచూచేడు దూరాన్న వినవస్తూన్న హవల్దారు కేక నరసయ్యకు వినిపించాక అతని దృష్టి ఆ మెషిన్ గన్నులు నిర్మించిన వలయాలమీద కేంద్రీకరింపబడింది. అతను ఆజ్ఞలను అర్థంచేసుకోలేని స్థితిలోఉన్నాడు——చావును పెలిగ్రక్కే ఆ కఠిన ఇనుపయంత్రాల విలపాలి తనతోటిసైనికుల రక్షించాలి. వెఱ్ఱిగా దూకగానే శత్రు మధ్యమంగా పరుగుతీసేడు-

శబ్దం... శబ్దం .. శబ్దం శబ్దంవెంబడి శబ్దంన్నో హాండ్ గ్రెనేడులు పగిలి పోతున్నాయి. క్యాంపులోని నరసయ్య మిత్రులు అందరూ చూస్తున్నారు నరసయ్య రెండుచేతులతోనూ రెండువైపులా లక్ష్యముంచిగ్రెనెడ్లు విసురుతూ పోతున్నాడు. ఎచ్చటనుంచో వరసగా కొన్ని తుపాకి గుళ్లు అతనిగుండెల్లోకి దూసుకుపోయేయి నరసయ్య సీలిగిపోతున్నాడు ఇంకా ఉన్నకాస్తశక్తి వినియోగించి పిన్నులులాగి శత్రువులు విడిచి పారిపోయిన మెషీన్‌గన్నుల స్థలాలలోకివిసిరేడు. అతనిహస్తాలు ఇకఅతని అదుపు ఆజ్ఞలలోనుంచి తప్పేయి- నరసయ్య నెమ్మదిగా నేలఒరిగేడు- మాతృ వక్షస్థలాన నిద్రించేడు, భారతమాత

అమూల్య ఆభరణంలా అతన్ని తన హృదయాల్లోకి తీసుకుంది, ఆమెవక్షపు వేడిమిలో కాశ్మీరు శీతలం కనిపించలేదు నరసయ్యకు. నరసయ్య అమరజీవి.

దుండగీండ్రు' గుండారాయిళ్లు దోపిడికాండ్రు వేరుమార్గంలేక విడిచిపారిపోతూంటె వెన్నంటి తరుముతూ హవల్దార్ భారతసైనికులు వస్తున్నారు అటుక్యాంపులో నరసయ్యకొరకు అతని మిత్రులు వెదుకుతూ వస్తున్నారు. అందరికళ్లు ఒక్కచో కలిసేయి- నరసయ్య అతవి చేతిలో యింకాఒక హేండ్ గ్రనేడ్ అతని ధైర్యానికి అందరూ జోహారులర్పించేరు వీరుని మరణానికి అట అందరూ అశ్రుతర్పణం వదిలారు 90 వ మహారాష్ట్రిదళంలో పనిచేసి దుర్భేద శత్రువలయాని భేదిస్తూ విరోచితంగా తన దళముకొరకై పోరాడుతు మరణించిన "నరసయ్యకు బహూకరించిన మహావీరచక్రం పూరికొంపలో నివసిస్తున్న భర్తృహీనురాలు, వీరపత్ని సీతాయి అందుకుంది. ఆపదంక అందిస్తూ అధికారులు అన్నారు" నరసయ్య మహావీరుడు తన దేశంకోసం ప్రాణాల నర్పించిన మహా త్యాగి" అని ప్రక్కన పొంచిమాస్తున్న గుండారాముడు అన్నాడు "ఏనాడో నేను అన్నాగా ఆ కైలాస శిఖరాలే మన నరిసిగాడి నివాసస్థలమని.

అమటుకు సీతాయిమనస్సు చివుక్కుమంది. కంట నీరునిండింది. విజయసూచకంగా సీతాయి మూడుమూర్తులనరసయ్య పాపాయి వక్షస్థలంమీద ఆ వీరచక్రం పెట్టింది నా చిట్టిరాజా అంతకన్నా గొప్పవా డౌతాడు" అంటూ వేగంగా వెక్కివెక్కి వస్తున్న విచారాన్ని ఆపుకొనేందుకు ఒకసారిగా తన రెండు హస్తాలతో పాపాయిని హృదయానికి హత్తుకుంది రెండు కన్నీటిబిందువులు పాపాయిని దీవిస్తూ అతని శిరస్సునుఅభిషేకించేయి.

# కోర్టులో ఆవు

ఇది నిజంగా జరిగిన సంగతి. రెండేళ్ళకిందట బొంబాయిలోని ఒక మేజిస్ట్రీటు కచేరీలో ఒకమనిషి తన పదిహేనురోజుల వయస్సుగల లేగపెయ్యను ఇంకొక మనిషి అపహరించాడని ఫిర్యాదు చేశాడు, రెండవవాడు లేగ తన ఆవుకి పుట్టినదే అన్నాడు.

ఇద్దరి ఆవులనూ లేగపెయ్యనూ కోర్టులో హాజరు చెయ్యాలని మేజస్ట్రీటు ఉత్తరువుచేశాడు.

మర్నాడు సాయంత్రం అయిదుగంటలయింది. కోర్టు కాంపౌండులో రెండుఆవులూ దూరదూరంగా చెట్లకు కట్టి ఉన్నాయి. మేజస్ట్రీటుగారు సాక్ష్యం విచారణకు వచ్చారు, పిర్యాదీ ముద్దాయీ అక్కడే వున్నారు ముద్దాయి లేగపెయ్యను తీసుకొచ్చాడు. వకీళ్ళు బంట్రోతులు కోర్టు గుమాస్తాలూ, పోలీసులు గుమిగానిలబడి చూస్తున్నారు నాటకం ప్రారంభమయింది. ముద్దాయి లేగను తన ఆవుదగ్గరకు తీసుకువెళ్ళి విడిచి పెట్టాడు. ఆవూ పెయ్యా వొకర్నొకరు చూసుకున్నారు. ఆవుకళ్ళల్లోకి సముద్రతీరాన ఆడుకుంటున్న ఇంకొకళ్ళపిల్లని కృత్రిమ ప్రేమతో చూసే ఫేషన బుల్ లేడీచూపులు వచ్చాయి లేగకళ్ళల్లోకి తన తల్లి అనుకొని ఒక స్త్రీ దగ్గరకు పరుగెత్తుకువెళ్ళి ఆమె తనతల్లికాకపోతే చిన్నపిల్లాడు ఎటువంటి చూపులుచూస్తాడో అటువంటి చూపులువచ్చాయి

ఇంతలో లేగ దూరంలో చెట్టుకి కట్టివున్న ఫిర్యాది ఆవునుచూచి చెంగుచెంగున పరుగెత్తింది ఆవుకళ్లు విప్పారినవి అంబా అని అరుస్తూ కట్టిన పలుపు తెంచుకోవడానికది గుంజుకో సాగింది అప్యాయంగా మెడపైకెత్తింది. కళ్ళల్లోనీళ్ళు తిరుగుతున్నాయనికూడ మేజస్ట్రీటు అనుకొని ఉంటాడు. పెయ్యతల్లిదగ్గరకు వొక గంతేసింది. తల్లీ బిడ్డా కలుసుకున్నారు. మూతితో ఆవు పెయ్యని లాలిస్తోంది-

మేజస్ట్రీటు ఫిర్యాదివైపుచూశాడు. ఫిర్యాది కళ్ళనిండా నీళ్లుకమ్మి ఉన్నాయి. ముద్దాయిని చూశాడు- ముద్దాయి తనకాలిబొటనవేళ్లు తదేకదీక్షగా చూసుకుంటున్నాడు.

సాక్ష్యం ఏమీ రికార్డు చెయ్యకుండానే మేజస్ట్రీటు ఫిర్యాదికి లేగపెయ్యను అప్పగించి వెయ్యవలసిందిగా తీర్పుఇచ్చాడు